వల్లంకి పిట్ట.. వల్లంకి పిట్ట.. మెల్లంగ రమ్మంట.. చిన్నారి పాప.. పొన్నారి పాప.. తోడుండి పొమ్మంట...

తను నవ్వింది అంటే ఇంకేం కావాలి.. నిదరోతుంటే తన పక్కనుండాలి...

ఈ బంగారు పాపను కంటికి రెప్పల కాచుకోవాలి...

వల్లంకి పిట్ట.. వల్లంకి పిట్ట.. మెల్లంగ రమ్మంట.. చిన్నారి పాప.. పొన్నారి పాప.. తోడుండి పొమ్మంట...

గరిసని సమగరిస... సగమని నిపమగమ... పాపామగ మామాగస గాగాసనిసా...

చిరు చిరు మాటలు పలికేవేల చిలక దిష్టి... బుడి బుడి అడుగులు వేసేవేల హంస దిష్టి...

వెన్నెలమ్మలా నవ్వేవేల జాబిలి దిష్టి.. జాబిలమ్మలా ఎదిగేవేళ దిష్టిచుక్క దిష్టి...

ఇరుగు దిష్టి, పొరుగు దిష్టి.. నా దిష్టి దేవుని దిష్టి... ఏ దిష్టి తనకు తగలకుండా నువ్వే చూడాలి...

వల్లంకి పిట్ట.. వల్లంకి పిట్ట.. మెల్లంగ రమ్మంట.. చిన్నారి పాప.. పొన్నారి పాప.. తోడుండి పొమ్మంట...

ఆటలాడగ చిట్టి చేతులో బొమ్మనౌతా... ఆకలేయగా బుల్లి బొజ్జలో బువ్వనౌతా...

స్నానమాడే చల్లనివేళ వెన్నీలౌత.. ఎక్కి ఎక్కి ఏడ్చేవేల కన్నీలౌత...

నేస్తానౌతా.. గురువూనౌతా.. పనిమనిషి తన మనిషౌతా...

నే చెప్పే ప్రతిమాటకునువ్వే సాక్షం అవ్వాలి...

వల్లంకి పిట్ట.. వల్లంకి పిట్ట.. మెల్లంగ రమ్మంట.. మా మంచి పాట సింహాద్రి పాట మనసార వినమంట...

తన తియ్యనిపాటే.. అమ్మ పాడే లాలి... తన తోడేఉంటే అది దీపావళి...

మా ఇద్దరి స్నేహం వర్ధిల్లాలని దీవెనలివ్వాలి....

వల్లంకి పిట్ట.. వల్లంకి పిట్ట.. మెల్లంగ రమ్మంట.. చిన్నారి పాప.. పొన్నారి పాప.. తోడుండి పొమ్మంట...

www.tellugulyrics.org